بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 29.03.2024 (Telugu)**

# హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం విజ్ఞానపూరిత ఉపదేశాల ఆధారంగా దుఆ వాస్తవికత, వివేకం, ఆమోద, తత్వ ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.03.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ.
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ. الرَّحۡمٰنِ الرَّحِيۡمِ. مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ. اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ. اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ. صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ.

وَاِذَا سَاَلَكَ عِبَادِیۡ عَنِّیۡ فَاِنِّیۡ قَرِیۡبٌ ؕ اُجِیۡبُ دَعۡوَۃَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلۡیَسۡتَجِیۡبُوۡا لِیۡ وَلۡیُؤۡمِنُوۡا بِیۡ لَعَلَّہُمۡ یَرۡشُدُوۡنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం, సూరతుల్ బఖరహ్ సూక్తి 187 పఠించి దాని అనువాదం ఇట్లు వినిపించిరి. నా గూర్చి నా దాసులు నిన్ను అడిగినప్పుడు (నీవిట్లనుము) "నేను మీ సమీపము నందే యున్నాను. నేను ఆరాధకుని ప్రార్థనను స్వీకరింతును. (ప్రార్థనలు చేయు) వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసము వుంచవలయును.

ఈ సూక్తిని ఉపవాసాల ఆదేశాల తక్షణమే అల్లాహ్ తఆలా ప్రస్తావించాడు. మధ్యలోనే పెట్టాడని కూడ చెప్పవచ్చును. కావున రమజాన్‌కు దుఆలతో ప్రత్యేక అనుబంధమున్న విషయం తెలుస్తుంది. రమజాన్‌లో అల్లాహ్ తఆలా ప్రత్యేక అనురాగపు చూపు తమ దాసులపై ఉంటుంది. సాధారణ రోజులలో కూడ అల్లాహ్ తఆలా అనురాగపు చూపు తమ దాసులపై ఉంటుంది. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా దాసుడు నా గురించి ఊహించిన విధంగా నేను అతనితో వ్యవహరిస్తాను. నన్ను నా దాసుడు గుర్తు చేసినప్పుడు నేను అతనికి తోడుగా ఉంటాను. అతడు నన్ను మనసులో గుర్తు చేసుకున్నచో నేను అతన్ని మనసులో గుర్తు చేసుకుంటాను.....అతడు నా వైపు నడుచుకుంటూ వచ్చినచో నేను అతని వైపు పరుగెత్తుకుంటూ వస్తాను. అల్లాహ్ తఆలా సాధారణ పరిస్థితులలో కూడ దాసులతో ఇలాగే వ్యవహరిస్తాడు. కనుక రమజాన్‌లో అల్లాహ్ తఆలా ఎంతగా దయామయుడిగా ఉంటాడో దానిని మనం అంచనా కూడ వేయలేము. ఈ మాటలన్ని మనస్ఫూర్తిగా కావలెననే నిబంధన ఉంది.

అల్లాహ్ తఆలా చాలా గొప్ప లజ్జ గలవాడు, దయామయుడు, ప్రదాత. దాసుడు తన రెండు చేతులను పైకి లేపినప్పుడు అతడు వాటిని ఖాళీగా తిరిగి పంపుటకు సిగ్గుపడతాడు. కావున మనం కొన్ని సార్లు తొందరపడుతు మేము దుఆ చేశాము కాని దుఆ ఆమోదించబడలేదని అంటాము. కాని మనసులో ఎంత వరకు సత్యమున్నదో తమ స్థితిని చూడదరు. అల్లాహ్ తఆలాను మోసం చేయరాదు. అతనికి మన హృదయ స్థితి తెలుసు. తెరిచి ఉన్న అల్లాహ్ తఆలా ద్వారములోకి ప్రవేశించుటకు తగిన నియమాలను పాటించవలసి ఉంటుంది. ఈ సూక్తిలో "నా దాసులు" అని చెప్పిన భావమేమనగా

అల్లాహ్ తఆలా దాసులగుటకు ఆసక్తి గల వారే ఆ దాసులు. నిస్సందేహంగా రమజాన్‌లో ఒక ప్రత్యేక వాతావరణం అందుబాటులో ఉంటుంది. ఈ వాతావరణంను సద్వినియోగం చేసుకొని ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా ఇట్లనును. ఇలాంటి నా దాసులకు, నన్ను అభిమానించే వారికి చెప్పుము. నేను దుఆలను వింటాను, వాటికి సమాధానమిస్తాను. అల్లాహ్ తఆలా ఇట్లు స్పష్టంగా తెలిపెను. కేవలంలో నోటితో ప్రకటించడం సరిపోదు. మీరు నా దేశాలను పాటించవలెను. అల్లాహ్ తఆలా హక్కులను, దాసుల హక్కులను చెల్లించవలసి ఉండును. విశ్వాసంలో పటిష్టత కల్పించుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం దుఆ వాస్తవికత, వివేకం, ఆమోదం, దాని తత్వంను ఎంతో వివరంగా ప్రస్తావించారు. వారు (అ) ఇట్లనిరి. దేవుని ఉనికి గల నిదర్శనం ఏమిటి? దీనికి సమాధానం ఏమనగా నేను చాలా సమీపంలో ఉన్నాను. అనగా పెద్ద పెద్ద నిదర్శనముల అవసరంమేమి లేదు. నా ఉనికిని చాలా సులభమైన పద్ధతిలో అర్థం చేసుకోవచ్చును. చాలా సులభంగా నా ఉనికిపై నిదర్శనం ఏర్పడుతుంది. ఆ నిదర్శనం ఏమనగా దుఆ చేయువాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని దుఆను వింటాను. వారు (అ) ఇంకా ఇట్లు తెలిపిరి. దేవుని గురించి ఎలా జ్ఞానం కలుగుననే ప్రశ్నకు సమాధానమేమనగా ఇస్లాం దేవుడు చాలా సమీపంలో ఉన్నాడు. ఎవరైనా అతన్ని సహృదయంతో పిలిచినప్పుడు అతడు సమాధానమిస్తాడు. ఇతర వర్గాల (అనగా మతాల) దేవుళ్లు సమీపంలో లేరు. నిస్సందేహంగా ఎంత దూరం ఉన్నారనగా వారి గురించి తెలియనే తెలియదు. ఇంకా ఇట్లనిరి. మేము పిలుస్తాము కాని సమాధానం లభించదని మీరన్నచో చూడండి! మీరు ఒక చోట నిలబడి మీకు దూరంగా ఉన్న వ్యక్తిని పిలుస్తున్నారు, ఇంకా మీ చెవులలో కొంత లోపం కూడ ఉన్నది. అల్లాహ్ తఆలా సమాధానమిచ్చినా మీ విశ్వాసంలో దృఢత్వం లేనందున, మీ ప్రేమలో లోపం ఉన్నందున, అతని మాటలను ఆచరించడం లేదు. కావున చెవిటితనం మీ చెవులదే. దీని వలన మీరు అతని మాటను వినలేక పోతున్నారు.

ఇంకా ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఉనికికి దుఆ ఒక పెద్ద సాక్ష్యం. దుఆ ఒక గొప్ప ఆస్తి, శక్తి. సందేశహరుల జీవితంనకు ఆధారం, వారి సఫలంనకు అసలు, నిజం కారణం ఇదే దుఆ. ఇట్లనిరి. తమ విశ్వాస, ఆచరణ శక్తిని పెంచుకొనుటకు దుఆలలో నిమగ్నం కాగలరు. దుఆల వల్లనే మంచి అంతం కొరకు మార్పు ఏర్పడును. దుఆ విజ్ఞాన వాస్తవికత గురించి వారు (అ) ఇట్లనిరి. విజ్ఞానం దైవానుగ్రహంతో కలుగుతుంది. అనంతరం దైవానుగ్రహంతోనే మిగిలి ఉంటుంది. దైవానుగ్రహం ద్వారా చాలా స్పష్టమైన ప్రకాశవంతమైన కాంతి కలుగుతుంది. మేము ప్రతి రోజు దుఆ చేస్తున్నాము, నమాజ్ మొత్తం దుఆయే అని మీరు భావించకండి. ఎందుకనగా విజ్ఞానం తర్వాత దైవానుగ్రహం ద్వారా లభించే దుఆ మరో కోణం, భావం కలిగి ఉంటుంది. అది తుచ్ఛ మనసును నాశనం చేయును, కరిగించును, అది కరుణను ఆకర్షించును, అదొక అయస్కాంత శక్తి. అదొక మరణం, కాని చివరికి బ్రతికించును. దుఆ దేవునితో వస్తుంది, దేవుని వైపే వెళ్లును. మీ ప్రాణం మీకు సమీపంలో ఉన్నట్లే దేవుడు మీకు దగ్గరకు వస్తాడు. ఇట్లనిరి. వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా తమ ప్రాణుల హితం కొరకు ఒక ద్వారంను తెరిచెను. అదే దుఆ. రోధనతో ఈ ద్వారంలో ప్రవేశించిన వ్యక్తికి దయామయుడైన

అల్లాహ్ తఆలా పవిత్రత, పరిశుభ్రతతో కూడిన చద్దరు తొడిగించును. తన వైభవ విజయంను ఎంతగా ప్రదర్శించుననగా ఆ వ్యక్తి అనవసర, పలికిమాలిన పనుల నుండి చాలా దూరం పారిపోతాడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అనగా ఆ వ్యక్తి కేవలం ప్రాపంచిక మాటల విషయాల కొరకు దుఆ చేయడు. నిష్టాపరత, పవిత్రతను పొందుటకు దుఆ చేస్తాడు. ఇదే ఒక విశ్వాసి గుర్తింపు. దుఆ లోతును మరింతగా వివరిస్తు వారు (అ) ఒక చోట ఇట్లనిరి. అనుగ్రహంను పొందుటకు సమీప పద్ధతి దుఆయే. సంపూర్ణ దుఆ నియమాలు ఇట్లు గలవు. అందులో రోధన, అచేతనం, ఆవేదన ఉండవలెను. నిరాడంబరత, అచేతనం, ఆవేదనతో నిండి ఉన్న దుఆ అల్లాహ్ తఆలా అనుగ్రహంను తీసుకొని వస్తుంది. ఇట్లనిరి. ఇది కూడ అల్లాహ్ తఆలా శుభం లేనిదే లభించదు. ఎంత అనాసక్తి, అయిష్టత ఎదురైనను దుఆ చేస్తుండడమే దీని చికిత్స. ఇట్లనిరి. ఎంత అనాసక్తి, ఓర్పు లేకున్నా రాత్రి పూట నిలబడి అదే స్థితిలో ఇట్లు దుఆ చేస్తాడు. ఓ అల్లాహ్! హృదయం నీ అధీనంలోనే ఉన్నది. నువ్వే దానిని శుభ్రం చేయుము. హృదయం మూసి వేయబడినను అల్లాహ్ తఆలాతో దానిని తెరవాలని ఆశించినచో ఆ మూసివేత నుండి అది తెరువబడును. దుఃఖం కలుగును. అప్పుడు ఆత్మ దైవాస్థానములో నీటి వలె ప్రవహించును. ఇట్లనిరి. కష్టంను సులభం చేయు వస్తువు దుఆయే. ప్రజలకు దుఆ ప్రాముఖ్యత, విలువ తెలువదు. వారెంతో తొందరగా దుఃఖానికి గురవుతారు. ఓటమి చెంది నిరాశకు గురవుతారు. వాస్తవానికి దుఆ స్థిరత్వం, శాశ్వతంను కోరును. ఇందుకు వినమ్రత, శ్రమ నిబంధన గలదు. ఇది కూడ దుఆతోనే కలుగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇందుకు మనం ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. ఇటువంటి వినమ్రత, శ్రమతో కూడిన పరిస్థితి మనలో ఏర్పడినదా లేదా దానిని కల్పించుకొనుటకు మనం ప్రయత్నిస్తున్నామా? ఇంకా దుఆ తత్వంను తెలుపుతు హుజూర్ (అ) ఇట్లనిరి. ఈ జీవితంను ఎంతో చెడుగా భావిస్తు దాని నుండి బయటకు వచ్చుటకు మానవుడు ప్రయత్నించవలెను. దుఆతో సహాయం పొందవలెను. ఎందుకనగా నిజమైన ప్రణాళికలను అతడు అవలంభించినప్పుడు, నిజమైన దుఆ చేసినప్పుడు తుదకు అల్లాహ్ తఆలా అతనికి మోక్షం ప్రసాదిస్తాడు. అతడు పాపపూరిత జీవితం నుండి బయటకు వస్తాడు. ఎందుకనగా దుఆ కూడ ఏదో సాధారణ విషయం కాదు. వాస్తవానికి అది కూడ ఒక రకమైన మరణమే. ఈ మరణంను మనిషి స్వీకరించినప్పుడు అల్లాహ్ తఆలా అతనికి నేరపూరిత జీవితం నుండి అనగా మృత్యువుకు కారణమయ్యే దాని నుండి రక్షించి, అతనికి పవిత్ర జీవితం ప్రసాదిస్తాడు. ఇట్లనిరి. కావున రాత్రికి క్రమం తప్పకుండా నిద్ర లేచి ఎంతో రోధన, దుఃఖం, అచేతనంతో అల్లాహ్ తఆలా ఆస్థానంలో తమ కష్టములను ప్రవేశపెట్టవలెను. ఆ దుఆను ఎంత వరకు చేర్చాలనగా ఒక రకమైన మృత్యువు సంభవించవలెను. అప్పుడు దుఆ ఆమోద స్థాయికి చేరుతుంది.

ఇట్లనిరి. అన్నిటికంటే ముఖ్యమైన, ప్రధాన విషయం ఏమనగా మానవుడు తమను తాము పాపముల నుండి పవిత్రీకరించుకోవెలను. దుఆలన్నిటికి ఆధారం, భాగం ఇదే. ఎందుకనగా ఈ దుఆ ఆమోదించబడినప్పుడు మానవుడు అన్ని రకాల మలినములు, కలుషితముల నుండి అల్లాహ్ తఆలా దృష్టిలో పవిత్రుడగుతాడు. అతని ఇతర అనివార్య అవసరాల గురించి కూడ దుఆలు ఉన్నాయి. అతడు

వాటిని యాచించకుండానే అవి స్వయంగా పూర్తి అవుతాయి.

దుఆ ఆమోదం పొందుటకు ఎటువంటి పరిస్థితి అవసరమో తెలుపుతు వారు (అ) ఇట్లనిరి. ఆమోదం పొందు ప్రభావం ఎప్పుడు ఏర్పడుతుందనగా అతనిలో ఉత్తమ రీతిలో అచేతన స్థితి ఏర్పడవలెను. ఇదేదో చిన్న విషయం కాదు. చాలా గొప్ప వాస్తవికత. దైవ వైభవంను తిలకించుటకు దుఆ చేయవలెననే విషయం తథ్యం.

స్థిర స్వభావంతో దుఆ చేస్తూ ఉండడం గురించి వారు (అ) ఇట్లనిరి. దుఆ చేస్తున్నప్పుడు అనాసక్తికి గురై ఆందోళన పడవద్దు. త్వరలోనే అలసిపోయి కూర్చోకూడదు. దుఆ తన పూర్తి ప్రభావంను చూపనంత వరకు ఆగకూడదు. అలసటకు గురై, ఆందోళన చెందువారు పొరపాటుకు గురవుతున్నారు. ఎందుకనగా ఇది పోగొట్టుకొను లక్ష్యం.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనకు అల్లాహ్ తఆలా ప్రత్యేకంగా ఈ రోజులలో పవిత్రమైన నెలను ప్రసాదించాడు. కావున తమలో మార్పులు కలిగించుకొంటూ దుఆల వైపు శ్రద్ధ చూపించవలెను. ఇదియే మన ఇహపరలోకం చక్కబడుటకు కారణముగను. రమజాన్ చివరి పది రోజులు నడుస్తున్నాయి. మనం అల్లాహ్ తఆలా ఆదేశాలను తమ కార్యాచరణగా మార్చుకొంటూ, విశ్వాసంలో దృఢత్వం కలిగించు కొంటూ రాత్రులలో లేచి అతని ఆస్థానంలో మోకరిల్లి అతని సామీప్యంను పొందుటకు కృషి చేయవలెను.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ రమజాన్‌ను పురస్కరించుకొని దుఆలు చేయాలని పిలుపునిస్తు జమాఅత్ ప్రగతి, దైవమార్గంలో నున్న యెమెన్ ఖైదీలు, పశ్చిమాసియాలోని పీడితుల కొరకు దుఆ చేయాలని సూచించిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ - وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا - مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ - وَنَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ - عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ - يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ - اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ -

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*